వై. అకీమ్

చేతకానివాడు

www.vaaradhionline.com

చిరంజీవి
చేతకానివానికి

చిట్టీ పొట్టీ
పాపల్లారా,
జిలిబిలి పలుకుల
చిలకల్లారా,
విన్నారా
మీరీ కథనూ?
వింత ఉత్తరం
విచిత్ర కథనూ!

అనగనగా ఒక
నగరంలో,
అనేకులుండే
భవనంలో,
తిరుగుచుండె
నొక పోస్టుమాను,
తన చేతనుగల
ఒక లేఖతోను.

ఏయే చోటులు
తిరిగినదో,
ఎందరి చేతులు
మారినదో,
బాగా నలిగి
వున్నదా పత్రం
దానిపైన గల
విలాసమే విచిత్రం:

చిరంజీవి
చేతకానివానికి

"చిరంజీవి
చేతకానివానికి"
అని మాత్రమె
రాసి వున్నది.
వచ్చిన చిక్కుదె
పోస్టువానికి,
ఆ మనిషెవరో
తెలియకున్నది.

ఓ గడప ముందు
నిలిచి చూడగా
కనుపించెను
లోపలున్న వోవ.
అమ్మ తినిపిస్తుండెను
తియ్యని పాయసం,
కాకమ్మ కథలల్లి
అందుకోసం.

చిరంజీవి
చేతకానివానికి

''ఏమోయ్ భాయ్
చేతకానివాడా,
ఇదిగోనోయ్
నీ ఉత్తరం''
అన్నాడా పోస్టువాడు.
గొంతెత్తి గట్టిగా
వోవకిక కలిగింది
చెప్పరాని తత్తరం.

అమ్మ చేతిలోని
చెంచాను
గమ్మున లాగికొని
తనె తినసాగెను.
''చేతకానివాడిక్కడ
ఎవడూ లేడ''ని
చేతులూపుతు
అమ్మ చెప్పెను.

www.vaaradhionline.com

మేడమీది వాటాలో
అంద్ర్యూష్కా
ఆడుకొనుచుండెను
ఎంచక్కా.

కాని, గది అంతా
చిందరవందర,
ఎటు చూసిన
బొమ్మల గత్తరబిత్తర.
పోస్టుమాను పిలిచిన
అడ్రను విని
బాలుడనెను
తక్కున నిలుచొని

"చేతకానివాడను
నేనా? కాను కాను,
ఆట ముగియగానె
అన్నిటినీ సర్దుతాను,
కొయ్యదిమ్మలతో
కడుతున్నా నొక యింటిని
అయ్యో, దానిని
పూర్తి కానిండనుచుంటిని."

చిరంజీవి
చేతకానివానికి

కుడివైపున వాటాలో
కూర్చుండెను స్లావ
సోఫాలో హాయిగ
కాళ్జాపి మహారాజులా
చెల్లి తొడుగుచుండెను
కాళ్లకు మేజోళ్ల
ఇంటి సరంబీ మీదనుండి
దిగకుండెను వాడి కళ్ల
అది చూసిన
పోస్టువాడనె ఇటులని
అమ్మయ్య, యింతటితో
పని తీరినదనుకొని.



"ఆహాహా! మిత్రమా!
చివరకు దొరికినావు,
రోజంతా నీకోసమె
వూరంతా వెతికినాను,
చేతకాని వాడవీవె
లేదులేదు సందేహం
ఇదిగిదిగో తీసుకొనుము
ఈ లోకోత్తర సందేశం"

అనవిని స్లావ
పలికెనపుడు
తానె తొడుగుచు
కాలికి మేజోడు.
"దయచేసి
అట్టిమాట
అనకుడెపుడు
చిట్టి చెల్లికి
పని నేర్పుచుంటి
నంతేనిపుడు."

పొరుగున గల
తలుపు తట్టగా
లోనికి రమ్మని
పిలుపు వచ్చెను
తల్లీ కూతురు
జతగా లోపల
తుడుచుచుండిరి
ప్లేటుల దొంతర.
అది గమనించిన
మన పోస్టుమాను
మెల్లగ ఇటులని
విన్నవించెను
“నను క్షమియించుము
తల్లీ,
నే పొరపడితిని
మళ్లీ.”

మేడ దిగిన
పోస్టువాడు
తోటలోకి
పోయెనపుడు,
ఇంట దొరకని
బాలుడొకడు
కనిపించెను
బరీసనువాడు.

చక్కని
పూలతోటకు వాడు
చల్లని
నీరు చల్లుతున్నాడు.
ఆశలుడిగిన
పోస్టువాడు
బెంచీపైన
చతికిలబడ్డాడు.



చేతకానివానికి సిగ్గుచేటులు

ఇంతలోనే
అతని చేతిలోని
ఉత్తరం
ఎగిరిపోయె
తన యాత్రకొరకు
సత్వరం.

దానిలోని
విషయమ్మొక
మాయ మంత్రం
అయితేనేం,
చెబుతాను మీకా
పరమ రహస్యం.

"చేతకానివానికి
సిగ్గుచేటులు"
ఈ రెండే
ఆ జాబులోని
మాటలు.

బాలబాలికలార,
భావి పౌరులార!
నా కోరికొకటి
చెప్పమందుర?
చేతకానీ
బాల లెవ్వరు
లేకుండగ
చూడవలయును.

www.vaaradhionline.com